నాయెదకు గదలేని నవ్వులెల్లా నవ్వఁగాను
ఆయములు సోఁక నిన్ను నాడవా నేను
దాయక పాయక నీవు దరిద నిట్టె కూచుండఁగా
నేయనా వూడిగములు చెప్పినట్టెల్లాను ॥ ఇంకా ॥

పంతమున కాఁగిటను బలిమి నీవు గూడఁగా
మంతనాన మెచ్చనా మచ్చికతోడ
చెంతనే మన్నించితివి శ్రీవేంకటేశ నన్ను
సంతోసించనా నీసరసములకును ॥ ఇంకా ॥ 49

మాళవి

వేగిరకాఁడవు నీవు వెసలఁ బెట్టుమనేవు
ఆగడము నేసి యేల అలయించేవు ॥ పల్లవి ॥

చలము సాదించరాదు జంకించి చూడఁగరాదు
యెలమి నింతలో నేరా యెగ్గుపట్టేవు
బలిమి చూపఁగరాదు పంతములాడఁగరాదు
తిలకించి యేమిరా తిట్టు దిట్టేవు ॥ వేగి ॥

బెట్టిమాటాడఁగరాదు బిగువు చూపఁగరాదు
అట్టు అదేరా ఇట్టె యేఁచేవు
గుట్టున నుండఁగరాదు కొసరి నవ్వఁగరాదు
పుట్టిపడి నీవేరా వుప్పతించేవు ॥ వేగి ॥

కదిసి పెనఁగరాదు కాఁగిలించుకొనరాదు
వుదుటున నౌరారా వొడిపట్టేవు
ఇదివో శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
పొదిగి యేమిటికిరా బుజ్జగించేవు ॥ వేగి ॥ 50

తట్టుపుణుఁ గలది యంతటా మెఱుఁగులు వెట్టి
చుట్టుఁబయ్యెద లేఁటికి పొఁకించేరే
గట్టిగా సొమ్ములు వెట్టి కడుసింగారాలు సేసి
వట్టి మీ వెకుటలేల వడియించేరే ॥ తొడి ॥

అలమేలుమంగ పురమందు నెలవుకొలిపి
యొలమి శ్రీ వేంకటేశు నేలనవ్వేరే
బలిమి నానాజాతిపండ్ల నైవేద్య మిచ్చి
అలమి మోవిపండ్లని యేమి చూపేరే ॥ తొడి ॥ 91

రామక్రియ

ఏమి నెరపేవు మేలు లింతులెల్లాఁ జూడఁగాను
ఆమని పేయుకకాఁడ వౌదువయ్యా నీవు ॥ పల్లవి ॥

నీవద్దఁ గాచుకున్న నెలఁతుక వుండఁగాను
ఆవలా కెతో సరసమాడేవు
తోవలఁ బెళ్ళిచెట్లు మందుగాదని మాటలు
నీవల్లనే కానవచ్చె నెమ్మది నిందరికి ॥ ఏమి ॥

వరుసతోఁ బెండ్లాడినవనిత మాటాడఁగాను
పొరుగాపెతో నవ్వేవు పొరచిగాను
సరిమున్న మేనవారు సరకుగా రనుమాట
విరతితోడుత నీవే నిజము సేసితివి ॥ ఏమి ॥

అలమేలుమంగ పురమందు నిట్టె వుండఁగాను
ఇల నీఁ పెక్కించుకొంటి వెన్నికగాను
తళ శ్రీవేంకటేశుఁడ పైకొసరు లాతమని
తెలిపితి విందరికి తేటతెల్లమిగాను ॥ ఏమి ॥ 92

వెల్లవిరిచూపుల నీవిదేలు
 మెల్లనె తమకము మేదేలు
 కొల్లలు నీతమకపుమాటేలు
 పెల్లురేఁగెఁ జిక్కుళ్ళ పెండ్లివేడేలు ॥ వింటి ॥

పాలుకాళ్ళతోననె వంతాలు
 చాలా నవురె నీవంతాలు
 మేలిమి శ్రీవేంకటేశ యలమేల్మంగను
 యేలిల నాతో నాటేవు యేకాంతాలు ॥ వింటి ॥ 97

కాంబోది

ఏమిటికిఁ జేసేవే యెగసక్కెలు
 కామించినరమణునిఁ గలయఁగరాదా ॥ పల్లవి ॥

కప్పి నిన్నాతఁడు తమిఁ గాఁగిలించుకొనఁగాను
 యిప్పుడు విన్నపము లేమి సేసేవే
 ముప్పిరిదప్పికి నీమోవితేనె లడుగఁగ
 అప్పటిఁ జిన్నిరేల అందియిచ్చేవే ॥ ఏమి ॥

పొలసి చక్కఁదనాలు చూచి యాతఁడు చొక్కఁగా
 తల వంచి కడుఁగడు మొఱగాఁకాఁ దెట్టేవే
 కలికి నీవన్నులకుఁ గడు చేయిచాఁచఁగాను
 వెలయ నిప్పుడు మేలు నీడె మించిచ్చేవే ॥ ఏమి ॥

శ్రీ వేంకటేశ్వరుఁడు చేరి రతిఁ గూడఁగాను
 యీవేళనే పాదములు యేఁటి కొత్తేవే
 కావిరి నేకతమునఁ గడు నీతో నవ్వఁగాను
 చేవమీరి ఇఁకనేల సిగ్గువడేవే ॥ ఏమి ॥ 98

కూరిమి గావరరాక కొంగువట్టి తియ్యరాక
వోరుచక సిగ్గుతోడ నున్నదానవే
నేరువరి యాతఁడు నెట్టుకొని నీవైనా
చేరి వద్దివారిచేతఁ జెప్పించి చూడవే ॥ఏపా॥

బలిమి సేయఁగరాక పాసి వుండఁగరాక
వొలిసి తాఁకితఁ గూడివున్నదానవే
తొలఁమి శ్రీవేంకటేశుఁ దేలె నన్ను నీవయినా
నొలవక కోరికలు వోడించి చూడవే ॥ఏపా॥ 100

ముఖారి

ఏఁటికి నన్ను గుంపించే వేమే నీవు
చాటిచెప్పేవు నాకిది సవలము గాదా ॥పల్లవి॥

ఉప్పొంగి నీవు నాకొంగువట్టి తీసేవనే-
చిప్పుడే లోకములెల్ల నేలనా నేను
చిప్పిగట్టి నీవు నాతో పెనఁగులాడవచ్చేవు
కప్పుచు నవ్వైతే నాభాగ్యముగాదా ఇపుడు ॥ఏఁటి॥

చేరి చేరి నామీఁద చేతులు చాఁచవచ్చేవు
గారవించ నాకిది ఘనతగాదా
అరితేరి నామేన నటు గోరు సోఁకించేవు
వేరువుతో నాకిది విధానముగాదా ॥ఏఁటి॥

పెక్కుతిల్లఁ గాఁగిట బిగియించవచ్చేవు
మొక్కుపై నవదవి నాకిదేకాదా
చెక్కు నొక్కి కూడితివి శ్రీవేంకటేశుఁడ నేను
చొక్కపురతు లివెల్లా సోబనముగాదా ॥ఏఁటి॥ 101

బలువుఁడ వౌదువయ్య బయలీఁదించితి వింత
చల మీదేర్చుకొంటివి సాదువలెనె
సులభాననే నీకీసుకృతము చేరెను
నలుగడ నవ్వేరు నమ్మినట్టివారలు ॥ ఏమి ॥

విరతపుజాణవయ్యా నేఁ డింటికి విచ్చేసి
గరిమఁ గూడితి నీకెఁ గరుణించి
సిరుల శ్రీవేంకటేశ చేఁతలు చందము లాయె
అ(అః)రుదుగ మెచ్చేరు అందరు నీకతలు ॥ ఏమి ॥ 118

ఆహిరి

తెలివ మొక్కఁగాఁ బిరితియ్యఁ దగవుగాదు
గుఱిగా మన్నించవయ్య కొసరేల ఇఁకను ॥ పల్లవి ॥

పంతమాడనేరుతువు భావించనేరుతువు
యింతులను లాలించ నెఱఁగవా
అంత నీవు నేసినందు కాకె యలిగివున్నది
సంతము నేసుకోవయ్య చలమేల యిఁకను ॥ తెలి ॥

పెనఁగనేరుతువు పెండ్లాడనేరుతువు
అనిశముఁ జనవియ్య నది నేరవా
యెనయ నిన్న రానందు కిటు మాటాడకున్నధి
మనసు నమ్మించవయ్య మరఁగేల ఇకను ॥ తెలి ॥

కలయఁగనేరుతువు కాఁగిలించనేరుతువు
అలరి యురమున మోయఁగనోపవా
కలికి శ్రీవేంకటేశ కైవశమై నీకున్నది
నెలవి నవ్వించవయ్య చెప్పనేల ఇఁకను ॥ తెలి ॥ 119

భైరవి

గక్కన లాలించరాదా కాఁగిట నించఁగరాదా
చెక్కుచేతితో నీదెంత సిగ్గులువదేవు ॥ పల్లవి ॥

చలివాసి నీతోను సరసమాడీ నదె
మొలకచన్నులు నీపై మోపీ నదె
చెలఁగి చుట్టరికము చెప్పి నింతలోన నదె
చెలిఁ జూచి నీవెంత సిగ్గులువదేవు ॥ గక్క ॥

కడువెల్లవిరిగాను కన్నుల మొక్కీ నదె
వొడిమీఁదఁ గూచుండి వొరసీ నదె
జడియుఁదమితో మోవిచవు లడిగీ నదె
చిడుముడి నీవెంత సిగ్గులువదేవు ॥ గక్క ॥

చెనకుచు నిను గూడి సేవలు సేసీ నదె
మనసిచ్చె నలమేలుమంగ నీ కదె
ఘనుఁడ మమ్మేలితివి కందువ శ్రీవేంకటేశ
చినుకుఁజెమట నెంత సిగ్గులువదేవు ॥ గక్క ॥ 141

శ్రీరాగం

నాఁడే నీవిచ్చినబాస నమ్మి వున్నారము నేము
వోఁడిమిఁ దలఁచవయ్య వొంతనే మాసేవలు ॥ నాఁడే ॥

పలుపుపైఁ బవళించి పడఁతి విడె మియ్యఁగ
నెరిసరసము గడునిండా నాడేవు
యెలుకతో సంతోసాల నెంతపరాకైనాఁ గద్దు
మఱవకురయ్యా మాపై మన్నన లెప్పుడును ॥ నాఁడే ॥

నేరుపులు నీకున్నవా నీయందు నేమి గడమ
గారవపునీచేఁతలు కన్నవే కావా
దూరిరింతే నిన్నిందరు తుదమొద లెఱఁగక
నారుకొన్న చింత యేల నవ్వేవయ్య పెలవి ॥ మంచి ॥

బొంకనేరుతువా నీవు పొంచుగా మమ్మేలితివి
కొంకేల శ్రీవేంకటేశ కొస దున్నదా
సంకించక నిన్ను నిట్టె సాదించిరింతేకాక
బింకపుగుట్టేమిటికి పెట్టువయ్య నేస ॥ మంచి ॥ 211

## ముఖారి

ఏమి సేయవచ్చు నిఁక నియ్యకొనవలెఁగాక
దీమసపుటాసలేకా దిమ్మరిఁ జేసినవి ॥ పల్లవి ॥

చెలరేఁగాపెసుద్దులే చెప్పేవు పలుమారు
చెలులతోనెల్లా నీవు సిగ్గువడక
నలువంక సవతులు నవ్వే రిండుకు నిన్ను
వలపుగా నిన్ను నింత వాఁటము సేసినది ॥ ఏమి ॥

సూటిగా నాపెమెట్టెలు చూపేవు నీవేలఁ బెట్టి
చీటికిమాటికి నీవు సిగ్గువడక
చాటువగా నందవారు సన్న సేసే రెఱఁగవు
పాటించి మనసేకా పచ్చిగాఁ జేసినది ॥ ఏమి ॥

వడి నాపెకుఁ బూనుక వచ్చేవు శ్రీవేంకటేశ
చిడుముడి నన్నేలితి సిగ్గువడక
పదఁతులు నీచేఁతలు పట్టిఇచ్చేది యెంచవు
కదఁగి నీవయసేకా కళలు నించినది ॥ ఏమి ॥ 212

అట్టుగాఁ జేయుదురా గుట్టున రామల నీవు
చుట్టరికమై నయము చూపుట గాక
వట్టియాసలనుఁ బెట్టి వలవంత నేఁచనేల
ఇట్టె కాంతకోరిక యీడేర్చరాదా ॥ సాయ ॥

తగవులఁ బెట్టుదురా తరుణుల నింతేసి
తగినరతులఁ గూడి దక్కుట గాక
మిగులా శ్రీవేంకటేశ మెచ్చి గుట్టునేయనేల
మగువఁ గూడితి విట్టె మన్నించగాదా ॥ సాయ ॥ 217

అమరసింధు

సిగ్గులువడితేఁ బోదు చెప్పేము నీకుఁ బ్రియము
తగ్గక నీమాట జవదాఁటకున్నాఁ డతఁడు ॥ పల్లవి ॥

మన్నించి వన్ను నిట్టె మచ్చికతో నేలుమని
విన్నవించవమ్మా విభునికిని
వన్ని ఇన్నిటా నీవు పట్టపుదేవులవు
కన్నెరో నీయప్పణకుఁ గాచుకున్నాఁ డతఁడు ॥ సిగ్గు ॥

దట్టముగా నేఁడు మమ్ము దయతో రక్షించుమని
కట్టడ సేయవమ్మా కాంతునికి
అట్టే నీవు మొదల మోహపుఁబెండ్లికూఁతురవు
యెట్టైనా నీపంపునేయ నెంచుకున్నాఁ డతఁడు ॥ సిగ్గు ॥

చేకొంటి వతని నీవు చేరి నన్నుఁ గూడుమని
కైకొలుపవమ్మా శ్రీవేంకటపతికి
నీకరుణవారము నీ వేలికసానివి
యీకడ నాయింటిలో నీయింపు చూపీ నతఁడు ॥ సిగ్గు ॥ 218

పీదిఁ బోతా చమ్మాళిగె వెస నేఁ దాటించితేను
ఆదిగాని కోపగించీ నదేమే తాను
వేదదేరి బొమ్మలను చెలుల నే జంకించితే
పోదితో వహించుకొని పోరీనే తాను ॥ కాన ॥

కివిసి మాగోడందఁ గేకరించుకొంటేను
చెనకి నాకొంగువట్టీ చెల్లఁబో తాను
యెనసి శ్రీవేంకటేశుఁ దేమీ ననకుండితేను
తవివితో ననుఁగూడె తలఁగఁదే తాను ॥ కాన ॥ 471

వరాళి

ఎంతచెప్పినా మాన విందాఁకా నేము
అంతలోఁ బెద్దరికములాయనా నేఁడు ॥ పల్లవి ॥

చెక్కునొక్కె నేసవెట్టె చెలియ నీకాలు దొక్కె
తెక్కుల నీజగడాలు దీరెనా నేఁడు
చుక్కలు మోవిపై నాఁటె చొక్కపుగుబ్బలు మోపె
వక్కణించి నీపంతము వచ్చెనా నేఁడు ॥ ఎంత ॥

కన్నువేసె మాటలాడె కమ్మనినవ్వులు నవ్వె
చిన్ననాఁడే, నీచలము చెల్లెనా నేఁడు
మున్ను నీకుఁ జేత మొక్కె ముచ్చటలన్నియుఁ జెప్పె
పన్నినసీలోనిచింత పాసెనా నేఁడు ॥ ఎంత ॥

చేయివేసె చెట్టవట్టె సిగ్గు నీ కొప్పగించె
చాయల నీ కిదియైనా సమ్మతా నేఁడు
యీయెడ శ్రీవేంకటేశ ఇంతి దానే నిన్నుఁ గూడె
మాయపునీమేనికాఁక మానెనా నేఁడు ॥ ఎంత ॥ 472

కాంబోది

కటకటా మీఁదబెత్తు కానరాయ నెవ్వతెరా
కుటిలపుఁబులకలు కుప్పవడీ మేనను ॥ పల్లవి ॥

కదు నీమోవిచిగురు గంటివేసె నెవ్వతెరా
వడిసీఁ దేనెలు అందువంక చింతాను
పొడమించె చెమటలు పొలఁతి యెవ్వతెరా
కడలేనినీమనను కరఁగు నందునను ॥ కట ॥

రేసులవిట్టూడువులు రేఁచిన దెవ్వతెరా
గాసిగా నీవలపులు గాలిఁబోయీవి
తోసి నీకన్నుల నిద్ర తొట్టించిన దెవ్వతెరా
వోసరిలి తమకము లుమ్మగిలీ నందు(న)ను ॥ కట ॥

గంధపు గుబ్బలముద్ర కడునొత్తె నెవ్వతెరా
అందువల్ల సిగ్గు నీకు నచ్చుపడెను
కందువ శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
చిందవాసె నిందువంక నేఁ డెందున్నదిరా ॥ కట ॥ 476

పళవంజరం

సారె నాటిమద్ది నేఁడు చవులనవే
కోరి నేఁడు రాజైతే కూరిమివోదనవే ॥ పల్లవి ॥

మంచముపై నన్నుమాట మఱవకుమనవే
లంచపునామోవి తలఁచుకొమ్మనవే
అంచల నాకొప్పు దువ్వె నది నీ వడుగవే
యెంచ నేఁడు తా దొరైతే నేమిదోస మనవే ॥ సారె ॥

